విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

దేవరాపల్లి: విద్యా విధానంలో సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని సర్పంచ్ నాగిరెడ్డి శతారినాయుడు, ఎంపీటీసీ రెడ్డి శ్రీలక్ష్మి తెలిపారు. వేచలం హైస్కూల్‌లో 8వ తరగతి విద్యార్థులకు శనివారం వారు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. డి. నర్సింహమూర్తి, హైస్కూల్ కమిటీ చైర్మన్ రెడ్డి శ్రీనివాస్, ఎంపీపీ స్కూల్ చైర్మన్ వేచలపు పరమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ఎం. కోటపాడు ఎంపీయూపీ స్కూలులో 8వ తరగతికి చెందిన 24 మంది విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ శానాపతి శేషఫణి, గంగాధర్ వీటిని అందజేశారు. హెచ్‌ఎం సిహెచ్. వెంకటేశ్వర్లు, పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీనాధు రాజేశ్, పంచాయతీ కార్యదర్శి తిరుమలాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

మాడుగుల రూరల్: గోకాడ లక్ష్మి జన్మదినం సందర్భంగా ఎం. కోడూరు హైస్కూలు విద్యార్థులకు శనివారం విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. 378 మంది విద్యార్థులకు సామగ్రిని తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవిల్లి ప్రభావతి, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కోన అన్నపూర్ణ పంపిణీ చేశారు. సర్పంచ్ గొల్లవిల్లి సంజీవిరావు, రాజ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజేశ్, పాల సొసైటీ అధ్యక్షుడు గొల్లవిల్లి సత్యారావు పాల్గొన్నారు. ఎంపీపీ పాఠశాలలో 3, 4, 5 తరగతుల విద్యార్థులకు మాడుగుల విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు అడపా నూకరాజు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.























కమ్యూనిటీ హాలు నిర్మించాలని వినతి

బుచ్చెయ్యపేట: కరక దళితవాడలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ డి. నాగేశ్వరి, తహసీల్దారు అంబేడ్కర్, ఎస్ఐ కుమారస్వామి మాట్లాడారు. కమ్యూనిటీ హాలు నిర్మించాలని స్థానికులు కోరారు.



పింఛన్ల తొలగింపుపై టీడీపీ ఆరోపణలు అవాస్తవం

• వాడి వేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

నర్సీపట్నం: పింఛన్లు రద్దు చేస్తున్నట్టు టీడీపీ కౌన్సిలర్లు చేస్తున్న ఆరోపణల్లో ఎంతమాత్రం వాస్తవం లేదని, వారు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శనివారం వాడివేడిగా సాగింది. సభ ప్రారంభానికి ముందు మున్సిపల్ సిబ్బంది ఎజెండాలోని అంశాలను చదువుతుండగా పింఛన్ల రద్దుపై సమాధానం చెప్పాలంటూ టీడీపీ కౌన్సిలర్లు చింతకాయల రాజేష్, మధు అడ్డుపడ్డారు. దీనిపై కమిషనర్ సమాధానం చెప్పాలంటూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. దీంతో కమిషనర్ కనకారావు కల్పించుకుని మూడేళ్ల క్రితం 4,136 పింఛన్లు ఇచ్చేవారని, ప్రస్తుతం 7,200 పింఛన్లు ఇస్తున్నామన్నారు. జనవరి ఒకటి నుంచి మరో 210 మంది లబ్ధిదారులకు కొత్త పింఛన్లు ఇస్తున్నామన్నారు. 459 మంది పింఛనుదారులకు నోటీసులు ఇచ్చామన్నారు., లబ్ధిదారులు సరైన ఆధారాలు చూపిస్తే పెన్షన్లకు ఎలాంటి ఢోకా లేదన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కోనేటి రామకృష్ణ, జగదీశ్వరి, బయపురెడ్డి చినబాబు, టీడీపీ కౌన్సిలర్లు రాజేష్, మధు పరస్పర ఆరోపణలు చేసుకున్నారు. టీడీపీ కౌన్సిలర్లు సభ నుంచి వెళ్లిపోయారు. వార్డులో చెత్త తొలగించటం లేదని జనసేన కౌన్సిలరు అద్దేపల్లి సౌజన్య నిలదీశారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదిలక్ష్మి

డిప్యూటీ సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

చీడికాడ: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడుకు వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతికొండబాబు తదితరులు శనివారం తెల్లవారుజామున తారువలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి, దుశ్శాలువాతో సత్కరించి ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బూడి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నేతలు సలుగు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


డిప్యూటీ సీఎం బూడికి పుష్పగుచ్ఛం ఇస్తున్న రాజుబాబు తదితరులు

దళితుల సమస్యల పరిష్కారానికి కృషి

దేవరాపల్లి: దళితుల సమస్యలు పరిష్కారానికి సత్వరమే కృషి చేయాలని ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి తెలిపారు. తహసీల్దార్ ఎం. లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేడ్కర్ కాలనీలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీపీతో పాటు ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సభ్యులు కె.వి.రమణ, కాటపల్లి అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ చట్టాలు, పౌర హక్కులపై తహసీల్దార్ ఎం. లక్ష్మి అవగాహన కల్పించారు.

ఏపీటీఎఫ్ టీచర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

చోడవరం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శనివారం ఆవిష్కరించారు. సంఘం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి తాను కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమరాన త్రినాథరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. మహాలక్ష్మినాయుడు, జిల్లా కార్యదర్శి ఎస్. దుర్గాప్రసాద్, చోడవరం, బుచ్చెయ్యపేట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.చిరంజీవి, బి.వి.కె కిశోర్, బి.దేముడుబాబు, మధుకృష్ణ, జిల్లా కౌన్సిలర్లు ఎస్.సత్యనారాయణ, కె. వీరభద్రరావు పాల్గొన్నారు.


ఏపీటీఎఫ్ కొత్త సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ

ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించకపోతే రద్దు చేస్తాం

నాతవరం: జగనన్న లేఅవుట్‌లో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించకపోతే పట్టాలు రద్దు చేస్తామని ఎంపీడీవో యాదగిరీశ్వరరావు లబ్ధిదారులను హెచ్చరించారు. రాజుపేట అగ్రహారంలోని జగనన్న లేఅవుట్‌ను పరిశీలించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇసుక, ఐరన్ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. వీలైనంత త్వరగా నిర్మాణాలు ప్రారంభించాలన్నారు. అనంతరం చెత్త సంపద తయారీ కేంద్రం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ పనులు ప్రారంభించాలని ఆదేశించారు. హౌసింగ్ జేఈ జోగారావు, ఆర్.ఐ నాయుడు, సర్పంచ్ పోలుపర్తి అచ్చియ్యనాయుడు, సెక్రటరీ శ్రీనివాసరావు, ఏపీవో చిన్నారావు పాల్గొన్నారు.

మాడుగుల - సింహాచలం కొండపైకి బస్సు సర్వీసు

మాడుగుల: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు చొరవతో సింహాద్రప్పన్న భక్తుల సౌకర్యార్థం మాడుగుల నుంచి సింహాచలం కొండపైకి బస్సు సర్వీసు ప్రారంభమైంది. ఈ బస్సు సర్వీసును ఎంపీపీ వేమవరపు రామధర్మజ శనివారం జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. రోజు మాడుగుల బస్టాండు నుంచి సింహాచలం కొండపైకి ఉదయం 6 గంటలకు, 9.15 నిమిషాలకు, మధ్యాహ్నం 1.40 నిమిషాలకు, సాయంత్రం 3.10 నిమిషాలకు బయలుదేరుతాయి. సింహాచలం కొండ మీద నుంచి మాడుగులకు ఉదయం 7.10 నిమిషాలకు, మధ్యాహ్నం 11.15 నిమిషాలకు, 1.00, 3.55, సాయంత్రం 5.05 నిమిషాలకు బస్సులు బయలుదేరుతాయి. సర్పంచ్ యడ్ల కళావతి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యురాలు షేక్ అహ్మద్ ఉన్నీషా, ఉప సర్పంచ్ శ్రీనాథు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు పోలిమేర విజయలక్ష్మి, పోలిమేర చిన్నారావు, కుక్కర శ్రీధర్, కుక్కర మోదకొండ, ఎడ్ల హేమంత్, వేమన గణేశ్, జవ్వాది వరహాలు, రామ్‌కుమార్ పాల్గొన్నారు.


మాడుగుల బస్టాండులో బస్సు సర్వీసును ప్రారంభిస్తున్న ఎంపీపీ రామధర్మజ

భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలి

మాకవరపాలెం: అన్‌రాక్ భూ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు రుత్తల యర్రాపాత్రుడు డిమాండ్ చేశారు. శనివారం మాకవరపాలెంలో ఆయన మాట్లాడుతూ 2008లో అన్‌రాక్ రిఫైనరీ నిర్మాణానికి భూ సేకరణ సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ కొన్ని అమలు చేయలేదన్నారు. ప్రధానంగా రెండు సెంట్ల స్థలాలను పంపిణీ చేయాలన్నారు. అధికారులు స్పందించి హామీలను అమలు చేయాలని, లేకుంటే దశలవారీగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. మూరుగుపాలెం సర్పంచ్ వి.రమణ, నిర్వాసితులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న యర్రాపాత్రుడు

ఆర్థిక క్రమశిక్షణతో కుటుంబాలకు భరోసా

కె.కోటపాడు: రీజియన్ పరిధిలోని 55 ఏపీజీవీబీ బ్రాంచ్‌ల్లో ఒక్క చౌడువాడ బ్రాంచ్‌లో మాత్రమే 20 ఏళ్లుగా మొండి బకాయిల లేకుండా నడవడం హర్షణీయమని అనకాపల్లి జిల్లా రీజనల్ మేనేజర్ ఉదయ్‌కుమార్ తెలిపారు. శనివారం చౌడువాడ బ్రాంచ్ వద్ద ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతీ ఖాతాదారుడు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలని సూచించారు. ఇటీవల గొడు రమణమ్మ, మిర్తిపాటి నాగమణి, భీంపల్లి రత్నం, సమ్మింగ లక్ష్మి, శానాపతి శ్యామల మరణించారు. ఈ సందర్భంగా వీరి కుటుంబ సభ్యులకు ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా కింద ఒక్కొక్క కుటుంబానికి రూ.2 లక్షల చొప్పున రూ.10 లక్షల వరకు చెక్కులను పంపిణీ చేశారు. బ్రాంచ్ మేనేజర్ కె.శ్రావణ్‌బాబు, నోడల్ అధికారి సురేష్, ఎస్‌బీఐ జనరల్ మేనేజర్ రాజీవ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, సర్పంచ్ దాడి ఎరుకునాయుడు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ రాజి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మృతి చెందిన వారి కుటుంబాలకు చెక్కును అందిస్తున్న రీజనల్ మేనేజర్ ఉదయ్‌కుమార్

కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం


లైటింగ్ వెలుగులో ముస్తాబైన గాంధీ గ్రామంలో ఆర్‌సీఎం చర్చి

చోడవరం: గడిచిన సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రజలందరూ శనివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. విద్యార్థులు, యువకులు గ్రీటింగ్స్, సెల్‌ఫోన్ల ఎస్ఎంఎస్‌లతో స్నేహితులకు, బంధువులకు, పెద్దలు, ఉద్యోగులు పూల బొకేలు, పండ్లు ఇచ్చి స్నేహితులకు, తోటి ఉద్యోగులకు శుభాకాంక్షలు చెప్పారు. అర్ధరాత్రి 12 గంటల వరకు మేల్కొని పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఎంతో ఉత్సాహంతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

యువత 'నూతన'నుత్తేజం....

ఆశల పల్లకిలో కొత్త సంవత్సరానికి యువత స్వాగతం పలికింది. 2022 సంవత్సరానికి వీడ్కోలు చెప్పి 2023కు స్వాగతం చెబుతూ వివిధ కళాశాలలు, పాఠశాలల్లో విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి, చెడులను జ్ఞాపకాలు గుర్తుచేసుకుని వచ్చే విద్యాసంవత్సరంలో ఎలాంటి భవిష్యత్‌ను ఆహ్వానించాలో ముందు నుంచే తమ ఊహలను పదిలం చేసుకున్నారు. రాత్రి కేక్‌లు కట్ చేసి, బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకొన్నారు.

హైస్కూలులో న్యూ ఇయర్ వేడుకలు

మాడుగుల రూరల్: ఎం. కోడూరు హైస్కూలులో శనివారం సాయంత్రం న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టరు గొల్లవిల్లి ప్రభావతి కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. హెచ్‌ఎం కె. రామకృష్ణారావు, పాఠశాల కమిటీ చైర్మన్ కోన అన్నపూర్ణ, సీఆర్పీ బి. హరికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ ప్రభావతి

కొత్తగా 103 పింఛన్ల మంజూరు

మాడుగుల: మండలంలో కొత్తగా 103 మందికి పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీవో మీనాకుమారి తెలిపారు. ఇంత వరకు 11,659 పింఛన్లు ఉండగా, కొత్త వాటితో కలిపి 11,762 పింఛన్లు పంపిణీ చేయనున్నామన్నారు. రూ.250 పెంపుతో రూ.2,750 పింఛన్ అందజేస్తామన్నారు.

ఉత్సాహంగా క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు

చోడవరం: నెహ్రూ యువ కేంద్రం క్రీడల యువజన సర్వీసుల శాఖ సహకారంతో క్రీడా భారతి ఆధ్వర్యంలో చోడవరం క్లస్టర్ స్థాయి ఆటల పోటీలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా శనివారం జరిగాయి. ఈ పోటీలను గణేష్ డిఫెన్స్ అకాడమీ నిర్వహించింది. చోడవరం, బుచ్చెయ్యపేట మండలాలకు చెందిన 250 మంది విద్యార్థులు పాల్గొనగా, పరుగు పందెం, కబడ్డీ, ఖోఖో, షార్ట్‌పుట్, టగ్గాఫ్ వార్ పోటీలు మహిళలు, పురుషుల విభాగాల్లో హోరాహోరీగా జరిగాయి. విజేతలకు స్థానిక ప్రేమసమాజంలో నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ గొర్లె మహేశ్వరరావు బహుమతులు ప్రదానం చేశారు. గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్, రిటైర్డ్ ఆర్జేడీ తిరుపతిరావు, ఆర్క్ ప్రసాద్, ప్రేమసమాజం మేనేజర్ ప్రసాద్‌రాజు, ఆంజనేయులు, నాగేశ్వరావు పాల్గొన్నారు.


కబడ్డీ పోటీలో తలపడుతున్న దృశ్యం



































చౌడువాడలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కె.కోటపాడు: చౌడువాడ పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్, జెడ్పీటీసీ ఈర్లె అనురాధ శనివారం ప్రారంభించారు. కళ్లాల వద్ద ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు పీఏసీఎస్ చైర్‌పర్సన్ రాజి మోదినాయుడు తెలిపారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాట్ల శివాజీరాజు, వైస్ ఎంపీపీ రొంగలి సూర్యనారాయణ, ఎంపీటీసీ ఏటుకూరి రాజేష్, ఆకుల సాయి ప్రసాద్, సర్పంచ్ వేచలపు దొరబాబు, పీఏసీఎస్ సీఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.

మాడుగులలో నూతన సంవత్సర శోభ

మాడుగుల: ప్రజలంతా శనివారం రాత్రి నుంచే వాడవాడలా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గతేడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. చిన్నాపెద్దా తేడా లేకుండా సందడి చేశారు. పూలబొకేలు, గ్రీటింగ్స్‌తో స్నేహితులకు, శ్రేయోభిలాషులకు అధికారులకు,శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు కొనుగోలుదారులతో స్థానిక మార్కెట్ సందడిగా మారింది.

































